కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

- ప్రత్యేక హోదా, విభజన హామీల ప్రస్తావన లేదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు
- అంబేద్కర్ కూడలి వద్ద సిపిఎం నిరసన
- బడ్జెట్ ప్రతుల దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

టిడిపి మద్దతుతో కొనసాగుతున్న కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నగరంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీల ప్రస్తావన లేని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడే రీతిలో ఉందని విమర్శించారు. ప్రజలపై భారాలు వేసి, కార్పొరేట్లకు వరాలు కురిపించే బడ్జెట్‌గా అభివర్ణించారు. బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని... మాటలు ఘనం, చేతలు శూన్యంగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రానికి ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని, విభజన చట్టంలోని అన్ని అంశాల అమలుకు భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. సంక్షోభంలో ఉన్న విశాఖ ఉక్కును ఆదుకోకపోగా, గతేడాది కన్నా కేటాయింపుల్లో రూ.63 కోట్లు తగ్గించారని దుయ్యబట్టారు. విశాఖ పోర్టుకు రూ.125 కోట్లు కోత పెట్టారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఎంపీగా ఎన్నికైన ఉక్కుగనుల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్థికమంత్రి ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరు పలుమార్లు ప్రస్తావించారు తప్ప నిధులు కేటాయించలేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర ప్రజలను మరోసారి మోసగించేందుకు కేంద్రం ప్రయత్నించిందన్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు పలు ఆర్థిక సంస్థల ద్వారా ఇప్పిస్తామని చెప్పారని, దీనివల్ల రాష్ట్ర, రాజధాని ప్రయోజనాలకు మేలు చేకూరదని చెప్పారు. అందువల్ల రూ.15 వేల కోట్లు గ్రాంటుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్రానికి అవగాహన ఉన్నా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. పోలవరం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విభజన హామీల అమలు కట్టుబడి ఉంటామని చెప్పారే తప్ప వాటికిచ్చే నిధుల ప్రస్తావన లేదన్నారు. రెండు పారిశ్రామిక కారిడార్లకూ నిధులు లేవన్నారు. పోలవరానికి రూ.12 వేల కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా బడ్జెట్‌లో కేటాయించకుండా నిర్వాసితులను గాలికొదిలేశారని విమర్శించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప ఉక్కు, మెట్రో, విద్య, వైద్య సంస్థలు తదితర చట్టబద్ధమైన హామీల ప్రస్తావన లేదన్నారు. గడిచిన పదేళ్లలో విభజన చట్ట ప్రకారం నిధులు ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈసారీ ఆశించిన రీతిలో కేటాయింపులు లేకపోవడం ఆందోళనకరమన్నారు. పుణ్యక్షేత్రాల టూరిజం వరద నివారణ చర్యలు తదితర విషయాల్లో అనేక రాష్ట్రాలకు నిధులు ఇచ్చినా రాష్ట్రం ప్రస్తావన అందులో లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి, జనసేన కేంద్రంపై, బిజెపిపై రాజకీయ ఒత్తిడి తేవాలని కోరారు. బడ్జెట్‌లో మాటలతో సంతృప్తి పడకుండా స్పష్టమైన నిధులు సాధించాలని హితవు పలికారు. రా ప్రజలు కేంద్రాన్ని, బిజెపిని నిలదీయాలని, ఎంపీలు పార్లమెంట్ వేదికగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.మోహనరావు, జి.సింహాచలం, కె.నాగమణి, పి.ప్రసాదరావు, పి.తేజేశ్వరరావు, జి.ఈశ్వరమ్మ,, ఎ.లక్ష్మి, కొత్తకోట అప్పారావు, పి.చంద్రరావు, ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పలాస : కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా ఎస్‌ఐ పారినాయుడు అడ్డుకున్నారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు ఎన్.గణపతి, సిహెచ్.వేణుగోపాల్, వంకల మాధవరావు, దున్న శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు టి.అజయ్ కుమార్, బి.వాసుదేవరావు, వి.పాపయ్య, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

రాష్ట్రంలో అరాచక పాలన

ఎమ్మెల్సీ నర్తు రామారావు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన రెండు నెలల్లోనే అరాచక పాలన సాగిస్తోందని వైసిపి ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూటకపు హామీలతో గద్దెనెక్కి, హామీల అమలుకు ముందుకు వెళ్లాలంటే భయమేస్తోందని అసెంబ్లీ సాక్షిగా చెప్పి ప్రజలను మోసం చేసేందుకు కథలు తయారు చేస్తున్నారని విమర్శించారు. 2019లో వైసిపి అధికారం చేపట్టిన నెల రోజుల్లోనే పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి నవరత్నాల హామీల అమలు చేసిందని గుర్తు చేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు, సూపర్ సిక్స్ హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి వస్తుందని ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో హామీల అమలు నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను ఎప్పట్నుంచి అమలు చేస్తారో స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుతో ఉందని పదేపదే ప్రచారం చేసి గవర్నర్‌తోనూ అసెంబ్లీలో అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం కంటే ఇంకా ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తామంటే ప్రజలు కూటమిని గెలిపించారని, ఇప్పుడు మోసపోయామనే భావనలో ఉన్నారని చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా పెట్టుబడి సాయం రైతులకు అందలేదన్నారు. అమ్మఒడి పథకాన్ని తల్లికి వందనంగా పేరు మార్చినా, పైసా విడుదల చేయలేదని ధ్వజమెత్తారు. పంటలకు ఉచిత బీమా చేయలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఊసే లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పట్నుంచి ఇస్తారో వారికే స్పష్టత లేదన్నారు. కోవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, నవరత్నాల అమలు ఆగలేదని గుర్తుచేశారు. మూడు పార్టీలు ఇచ్చిన ఆరు పథకాల అమలుకు ఆపసోపాలు పడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధంగా అధికారులను ప్రోత్సహించి వైసిపి నాయకులపై దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు నెలల పాలనను ప్రజలు గమనిస్తున్నారని, మరో ఆరు నెలల్లో ఈ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేస్తారని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల భారతీదివ్య, ఎంపిపి బోర పుష్ప, కంచిలి జెడ్‌పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, ప్రకాశరావు పట్నాయక్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

మానవ అక్రమ రవాణా నేరం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మానవ అక్రమ రవాణా నేరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మానవులని అక్రమంగా తీసుకొని వెళ్లి వారి అవసరాల నిమిత్తము ఇంటి పనులు చేయడానికి, సమాజానికి కీడు చేయడానికి ఉపయోగిస్తుంటారని తెలిపారు. చిన్న పిల్లలను వైద్యపరంగా పరీక్షలు చేయడానికి అక్రమంగా తీసుకుని వెళ్ళిపోతుంటారని చెప్పారు. మహిళలే ఎక్కువగా మానవ అక్రమ రవాణాకి బాధితులు అవుతున్నారని తెలిపారు. మహిళలను వ్యభిచార గృహాలకు విక్రయిస్తుంటారని చెప్పారు. ర్యాగింగ్ నేరమని, ర్యాగింగ్ చేసిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్నిసార్లు జైలుశిక్ష కూడా పడే అవకాశముందన్నారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని శ్రీకాకుళం ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య హెచ్చరించారు. మండలంలోని ఎస్.ఎం పురం ఎపి రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన భూముల ఆక్రమణపై ఫిర్యాదు రావడంతో మంగళవారం పరిశీలించారు. పాఠశాల అధ్యాపకులతో మాట్లాడి ప్రభుత్వం సేకరించిన భూమిని పూర్తిస్థాయిలో విచారణ చేసి హద్దులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో పాఠశాలకు కేటాయించిన 30 ఎకరాల భూమి హద్దులను ఏర్పాటు చేసుకుంటే ఆక్రమణలను అరికట్టవచ్చని చెప్పారు. పాఠశాలకు సంబంధించి సొసైటీ ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానన్నారు. ఆక్రమణపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి నివేదిక అందించాలని తహశీల్దార్ ఎం.చక్రవర్తిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మధుప్రియ, మండల సర్వేయర్ సుభాష్, విఆర్‌ఒ పి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ పాల్గొన్నారు.

వివరాలను తెలుసుకుంటున్న ఆర్‌డిఒ రంగయ్య

ఆర్‌టిసి బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో ఆర్‌టిసిని బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో మూడు కొత్త బస్సులను జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం శ్రీకాకుళం నుంచి విజయవాడకు, విజయనగరానికి రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రారంభించామని తెలిపారు. ఆర్‌టిసి పరిరక్షణతో పాటు సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం ఆర్‌టిసి సంస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సంస్థను తిరిగి గాడిలో పెట్టి ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుకు ప్రభుత్వం విధివిధానాలను రూపొందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణాధికారి విజయ్‌కుమార్, డిపో మేనేజర్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

లిఫ్ట్‌లో చిక్కుకున్న యువకుడు

పలాస : పలాసలోని కిడ్నీ పరిశోధనా ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ యువకుడు లిఫ్ట్‌లో చిక్కుకున్నాడు. మండలంలోని కంబిరిగాంకు చెందిన అరుగు ముకుందరావు ఆస్పత్రిలో ఉన్న తన బాబాయ్‌ను పరామర్శించేందుకు సోమవారం వచ్చాడు. ఆస్పత్రిలో రెండు లిఫ్ట్‌లు ఉండగా, ఒక లిఫ్ట్ ముకుందరావు ఎక్కిన తర్వాత మెయింటెనెన్స్ కోసం సిబ్బంది నిలుపుదల చేశారు. లిఫ్ట్‌లో ఇరుక్కున్న ఆయన కేకలు వేసినా బయటకు వినిపించలేదు. దీంతో తాను ఆస్పత్రిలో లిఫ్ట్‌లో ఇరుక్కున్నట్లు సెల్‌ఫోన్‌లో బంధువులకు సమాచారం ఇచ్చాడు. వారు ఆస్పత్రి సిబ్బందికి చెప్పడంతో లిఫ్ట్‌ను తెరిచారు. లిఫ్ట్ నుంచి బయటకు వచ్చిన ఆయన తన వద్ద ఫోన్ లేకపోతే పరిస్థితి ఏమిటని సిబ్బందిని ప్రశ్నించాడు. దీనిపై ఆస్పత్రి డీన్ డాక్టర్ కూన మోహన్‌బాబును వివరణ కోరగా నిర్వహణ పనుల నిమిత్తం లిఫ్ట్‌ను ఆపామని, ఇందులో సిబ్బంది నిర్లక్ష్యం లేదని తెలిపారు.

గోవాలో మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

బతుకుతెరువు కోసం చేపల వేటకు గోవాకు వలస వెళ్లిన హంపుసాపేటకు చెందిన మత్స్యకారుడు కొమర ఎర్రన్న (42) సోమవారం మృతి చెందాడు. సముద్రం మధ్యలో చేపల కోసం వల వేస్తుండగా జారిపడి మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఆరు నెలల కిందట చేపల వేట నిమిత్తం ఆయన గోవాకు వలస వెళ్లాడు. మృతునికి భార్య నూకమ్మ, కుమారుడు హరీష్, కుమార్తె అఖిల ఉన్నారు. కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి సహాయం చేయాలని మృతుని కుటుంబసభ్యులు కోరారు. ఈ విషయంపై స్థానిక టిడిపి నాయకులు వంక రామారావు, సూరాడ మోహనరావు ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

కోతకు గురవుతున్న ప్రాంతాలు పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కోతకు గురవుతున్న సముద్రతీరం, వంశధార నదీ పరివాహక ప్రాంతాలైన మత్స్యలేశం, వనితమండలం, శాలిహుండంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం పర్యటించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ అక్కడ ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. తీరప్రాంత వాసులు దినదినగండంగా గడుపుతున్నారని, వంశధార నదికి అవతలివైపు పోలాకి మండలం పరిధిలో గతంలో అక్రమంగా నదీ గర్భాన్ని ఆక్రమించుకొని రొయ్యల చెరువులను ఏర్పాటు చేయడంతో నదిలో నీటి ప్రవాహ దిశ మారి కోతకు గురవుతుందని తెలిపారు. దీనివల్ల గార మండలంలోని కళింగపట్నం-మత్స్యలేశం ప్రాంతం కోతకు గురవుతోందని వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా 2020 జూన్‌లో జలవనరులశాఖ ద్వారా రూ.7.54 కోట్లు కేటాయించినా పనులు మాత్రం చేపట్టలేదని చెప్పారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిపోయిన వనిత మండలం వంతెన, శాలిహుండం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు గత టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయినా, తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం పథకాన్ని గాలికొదిలేసిందని శంకర్ తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వనిత మండలం వంతెన నిర్మాణం రూ.72 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభమయ్యాయని, 70 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. దాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. వంతెన నిర్మాణం పూర్తయితే శాలిహుండం పర్యాటకపరంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తక్షణమే వీటి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ హామీనిచ్చారు.

పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పురపరిపాలనశాఖ

పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం

టెండరు నోటీసు

రోఖ నెం. 38/2023/E1/BOQ No's 958,963-974 (2nd Call) తే.31/07/2024 దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సాధారణ నిధులతో చేపట్టు పనులకు, ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 13 అంచనా విలువ రూ. 50.30 లక్షలు

Bid Document Download start Date & Time	- 31-07-2024	10.30 A.M
Bid Document Download End Date & Time	- 16-08-2024	03.00 P.M
Bid Submission Closing Date & Time	- 16-08-2024	03.30 P.M
Bid Document Open Date & Time	- 16-08-2024	04.30 P.M

మిగతా వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- నాగేంద్ర కుమార్.టి, కమిషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

IN THE HON'BLE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IV ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
M.V.O.P. 47/2021

BETWEEN:
Guvvada Polisu ....Petitioner
AND
Bantupalli Venkata Ramana and others. ...Respondents

To
R1)Bantupalli Venkataramana, S/o Ramulu, Driver of Auto Rickshaw, Main Street Ambedkar nagar, Voppangi Village, Srikakulam Rural Mandal, Srikakulam District, Andhra Pradesh-532 401.

NOTICE

Please take notice that the above matter, the petitioner has filed a case against you (Respondent No.1) along with another claiming compensation of Rs.4,00,000/- (Rupees Four Lakh only) and the same is posted for your appearance on 07-8-2024. You are advised to appear on 07-8-2024 at 10-30 am before the said court either in person or through an Advocate, failing which the case will be decided exparte.

(By order of the Court)
KADAGALA RAMBABU NAIDU, ADVOCATE, H.No. 228, HUDCO Colony, Srikakulam, A.P. 532001.

IN THE HON'BLE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IV ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
M.V.O.P. 47/2021.

BETWEEN:
Guvvada Polisu ....Petitioner
AND
Bantupalli Venkata Ramana and others. ...Respondents

To
R2)Bantupalli Tejeswara Rao, S/o Ramulu, Owner of Auto Rickshaw AP39TG6082,at D. No:4-71, Main street kondakothapalli Village, Polaki Mandal, Srikakulam District, Andhra Pradesh-532 421.

NOTICE

Please take notice that the above matter, the petitioner has filed a case against you (Respondent No.2) along with another claiming compensation of Rs. 4,00,000/- (Rupees Four Lakh only) and the same is posted for your appearance on 07-8-2024. You are advised to appear on 07-8-2024 at 10-30 am before the said court either in person or through an Advocate, failing which the case will be decided exparte.

(By order of the Court)
KADAGALA RAMBABU NAIDU, ADVOCATE, H.No. 228, HUDCO Colony, Srikakulam, A.P. 532001.

శ్రీకాకుళం నగరపాలక సంస్థ - శ్రీకాకుళం

ఆర్.ఓ.సి.నెం.102654/2019/A2, తేది.29-07-2024

బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఈ నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ షాప్ రూములకు వాటికి ఎదురుగా చూపబడిన కాలములకు లీజుకు ఇవ్వు విషయములో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వారిచే గాని లేదా వారి వలన అధికారము పొందబడిన వారి చేతనైనను తేది: 14.08.2024వ బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించబడి బహిరంగ వేలం నిర్వహించబడును. అవసరమైనచో ఆ తరువాత దినములు యందు బహిరంగ వేలము కొనసాగును.

వ. నెం	వివరములు	కాల పరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	రాళ్ల వేయవలసిన సాల్వెన్సీ	వేలం తేది
	శ్రీ పొట్టి శ్రీరాముల మునిసిపల్ మార్కెట్ (గ్రౌండ్ ఫ్లోర్) నందు గల ఖాళీగా ఉన్న 15 షాపులు; సి బ్లాక్ మెట్ల గది (GF) & C-45, C-47 = 03; ఇక్ బ్లాక్ మెట్ల గది (GF) = 01; ఒ.ఎస్ - 3,4,5,6,7,8,9,10,1112,15 (GF) = 01	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.5,00,000/-	రూ.5,00,000/-	
	పొట్టి శ్రీరాముల మునిసిపల్ మార్కెట్ మొదటి అంతస్తు నందు గల ఖాళీగా ఉన్న 42 షాప్ రూములు; ఎ బ్లాక్ - 01 నుండి 11 & 13,15,16 =14; బి బ్లాక్ - 22, 24, 28, 29 & 31, 34 = 06; సి బ్లాక్ - 43,44 నుండి 49 = 06; డి బ్లాక్ - 51 నుండి 61 & 64 నుండి 68 =17; మొత్తం = 58					
1	పై ఫ్లోర్ రూములలో మొదటి అంతస్తు ఎస్.సి (S.C) లకు ఎ బ్లాక్ లో 13&1,3,4,5,6,8,10,11; బి బ్లాక్ లో షాప్ నెం.34 &28,29; సి బ్లాక్ లో షాప్ నెం. 48&43,44,45; డి బ్లాక్ లో షాప్ నెం. 66,67&51,52,57,61,64; ఎస్.టి (S.T) లకు-ఎ బ్లాక్ లో షాప్ నెం. 16&7,9,15; బి బ్లాక్ లో షాప్ నెం - 31; సి బ్లాక్ లో షాప్ నెం - 46&49; డి బ్లాక్ లో షాప్ నెం : 54,55,56; నాయి బ్రాహ్మణుల మరియు రజకులకు ఎ బ్లాక్ లో షాప్ నెం: 2; బి బ్లాక్ లో షాప్ నెం: 22; సి బ్లాక్ లో షాప్ నెం: 47; డి బ్లాక్ లో షాప్ నెం. 53,58,59,60,65; వికలాంగుల (P/H) కేటగిరి : గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్ నెం C మెట్ల గది; D మెట్ల గది; E/F మెట్ల గది	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	వేలం తేది. 14.08.2024 ఉదయం 10.30 గంటల నుండి
2	శ్రీ పొట్టి శ్రీ రాముల మునిసిపల్ మార్కెట్ నందు గల E&F బ్లాక్ మొదటి అంతస్తు పై గల ఓపెన్ ఏరియా 40.00x28.00 చ.అ-1 40.00x28.00 చ.అ-2	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.1,50,000/-	రూ.10,00,000/-	
3	Opp N.T.R M.H SCHOOL వద్ద గల షాపు నెంబర్లు- 17,21,23,25,27,28,29; పై షాపు రూములలో జనరల్ కేటగిరి కి చెందిన షాప్ నెం-23,29=02; S.C లకు షాపు నెం -,25,27,28 = 03; S.T లకు షాపు నెం - 17, 21 = 02 మొత్తం = 07	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.5,00,000/-	
4	గాంధీ పార్క్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాప్ నెం : 22, 23; పై షాపు రూములలో SC కేటగిరి షాప్ నెం-22; రజక / నాయి బ్రాహ్మణ షాప్ నెం - 23; మొత్తం = 02	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.1,00,000/-	
5	శ్రీ పొట్టి శ్రీరాముల జంక్షన్ వద్ద గల మొదటి అంతస్తు నందు గల ఖాళీగా ఉన్న షాప్ రూములకు షాపు నెం. 01 నుండి 06 మరియు 8 నుండి 10 = 03; పై షాపు రూములలో S.C లకు షాపు నెం. 1,2,4,6, 9; S.T లకు షాపు నెం - 3,8 మరియు నాయి బ్రాహ్మణుల షాపు నెం : 5 గదులు; మొత్తం = 9		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	వేలం తేది. 14.08. 2024 ఉదయం 10.30 గంటల నుండి
6	శ్రీ పొట్టి శ్రీరాముల మునిసిపల్ మార్కెట్ నాగావళి కృష్ణ టీకాలకు కొట్టు వైట్ గ్రౌండ్ నందలి మొదటి అంతస్తు నందు గల ఖాళీగా ఉన్న 10 షాప్ రూములు; పై షాపు రూములలో S.C లకు షాపు నెం-, 1,2,4,6, 9&8; S.T లకు షాపు నెం- 3,7 &10 మరియు నాయి బ్రాహ్మణుల షాపు నెం : 9 గదులు	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
7	నాగావళి బీచ్ షాపింగ్ కాంప్లెక్స్, షాపు నెం: 01, 2,86 చేలం = 3 షాపులు; పై షాపు రూములలో ఎస్.సి (S.C) లకు షాప్ నెం: 6; రజక/నాయిబ్రాహ్మణ లకు - షాప్ నెం: 1; వికలాంగుల కు షాప్ నెం: 02		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
8	పేదరద బీచ్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి మొదటి) (అంతస్తు నందలి షాప్ నెం. 1 నుండి8&6 నుండి 10షాపులు = 9 షాపులు; SC కేటగిరి కి షాప్ నెం - 1,10; ST కేటగిరి కి షాప్ నెం - 3,7; P/H కేటగిరి కి షాప్ నెం - 4; రజక/నాయిబ్రాహ్మణ లకు - షాప్ నెం: 2,6,8,9	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
9	[illegible]		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
10	పాలకొండ రోడ్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరి చెందిన షాపు నెం-5, 10, 11 = 3 షాపులు		హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	
11	అంబేద్కర్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరి షాపు నెం - 3		హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	
12	OPP మునిసిపల్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాప్ నెం.- కార్నర్ షాప్; స్టాల్ నెం - 7,9,10,12&13 = 06 షాపులు; పై షాపు రూములలో, ఎస్.సి (S.C) లకు స్టాల్ నెం: 13 ఎస్.టి (S.T) లకు - స్టాల్ నెం : 9		హెచ్చు పాట	రూ.60,000/-	రూ.10,00,000/-	

షరతులు:-
1. వేలంలో పాల్గొనువారు వేలం పాట మొదలు పెట్టు ముందర డిపాజిట్ చెల్లించి తేది: 13.08.2024.తారీఖు సాయంత్రం 5.00 లోపు పొందిన సాల్వెన్సీ సర్టిఫికేట్ తో పాటు ఓరిజినల్ ఇవి దాఖలు చేసి వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.
2. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.MS.No.56, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (J1) తేది : 05-02-2011 నకు లోబడి షరతులు వర్తించును.
3. నగరపాలక సంస్థ నకు చెందిన ఖాళీగా ఉన్న షాపులపూర్తి వివరములు కొరకు కార్యాలయ పని వేళలలో రెవెన్యూ సెక్షన్ ను సంప్రదించగలరు.

సం / సి. ఓబులేసు
కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

జెడ్‌పి ఉద్యోగులకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా పరిషత్ యాజమాన్యం పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ సిఇఒ వెంకటేశ్వరరావు ఉత్తర్వులిచ్చారు. జెడ్‌పిలో ఛైర్‌పర్సన్ పిరియా విజయ చేతుల మీదుగా ఉన్నతి పత్రాలను మంగళవారం అందజేశారు. కొరసవాడ జెడ్‌పి హైస్కూల్ రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కృష్ణవేణిని జూనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించి చినబాడాం హైస్కూల్‌కు బదిలీ చేశారు. అలాగే జి.సిగడాం జెడ్పీ హైస్కూల్ రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన ఇ.వి.కృష్ణారావుకు ఉద్యోగోన్నతి కల్పించి కొత్తపేట హైస్కూల్‌కు బదిలీ చేశారు. అలాగే పైడిబీమవరం హైస్కూల్ నైట్ వాచ్‌మెన్‌గా పని చేస్తున్న కె.సూర్యకుమారిని ఆఫీసు సబార్డినేటర్‌గా, కోడూరుసంతఉరిటి వాచ్‌మెన్ బి.రమణను ఆఫీసు సబార్డినేటర్‌గా ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకటరామన్ పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులు

గిరిజనులతో మాట్లాడుతున్న పిఒ రాహుల్‌కుమార్ రెడ్డి

జీడిపిక్కల యూనిట్ పరిశీలన

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని ఇరపాడుగూడలో ఉన్న జీడి పిక్కల యూనిట్ కేంద్రాన్ని సీతంపేట ఐటిడిఎ పిఒ రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. గిరిజన రైతులు పండించిన జీడి పంటను సొంతంగా జీడి పప్పును తయారు చేసుకొని ఉత్పత్తులను దళారులు లేకుండా నేరుగా ఎగుమతులు చేసుకోవడం ద్వారా లబ్ధిపొందుతున్నామని పిఒకు వివరించారు. అలాగే కొండచీపుర్లను కూడా ఎగుమతి చేసి ఆదాయం పొందుతున్నామని అన్నారు. దీనిపై పిఒ సంతోషం వ్యక్తం చేశారు. ఈయనతో పాటు ఎపిడి సన్యాసిరావు, ఇసి మణిరత్నం, ఎపిఎం జనార్ధన్, సిసిలు అరుణ్‌జ్యోతి, చంద్రరావు, కనకల లక్ష్మి, ప్రమీల, విఒఎలు మణి, కుమారి, గౌరీకళ, సంధ్యారాణి, పి.సోమేశ్వరరావు, సాయి, స్వాతి, శాంతి, హెచ్‌డిసిసి కృష్ణవేణి ఉన్నారు.

ఉబాలను పరిశీలిస్తున్న జెడి శ్రీధర్

యాంత్రీకరణకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- పోలాకి

యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ అన్నారు. మండలంలోని మబగాంలో వ్యవసాయ యాంత్రీకరణల్లో భాగంగా ధర్మాన వెంకటరమణ పొలంలో మంగళవారం ఉడుపు యంత్రంతో వరుసల్లో వరినాట్లను మంగళవారం పరిశీలించారు. యాంత్రీకరణ వల్ల కలిగే లాభాలు, అధిక దిగుబడులు సాధించుటకు పాటించాల్సిన మెలకువలు తెలియజేశారు. ఎరువులు యాజమాన్యం, అధిక యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. కార్యక్రమంలో ఎడిఎ కె.రవీంద్రభారతి, పోలాకి సారవకోట, జలుమూరు, నరసన్నపేట మండలాల ఎఒలు పి.చిరంజీవి, కె.వెంకటరావు, కె.సురేష్, కె.సునీత, ఉడుపు యంత్రం ఆపరేటర్ పి.వరాహనరసింహులు, జోగారావు పాల్గొన్నారు.

అప్పలరాజు హయాంలో మున్సిపాలిటీ అధ్వానం

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వంలో మాజీ మంత్రి సీదిరి డాక్టర్ అప్పలరాజు నాలుగేళ్లుగా మంత్రి పదవిలో ఉన్నా మున్సిపాలిటీని అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన మంగళవారం సాధారణ సమావేశం జరిగింది. ముందుగా వైసిపి సభ్యులు గుజ్జు జోగారావు, పప్పల ప్రసాదరావు, సనపల సింహాచలం మాట్లాడారు. మున్సిపాలిటిలో కాలువల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, పూడికలు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత రెండున్నరేళ్లుగా మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ప్రభుత్వం నిధులు ఎక్కువగా కాలువల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వైసిపి పాలనలో మున్సిపాలిటీ ఉందని, మంత్రిగా ఉన్న సమయంలో అప్పలరాజు అభివృద్ధి చేయాలన్న ఆలోచన లేదని వ్యాఖ్యానించారు. చెరువులు, కాలువలు, కొండలు కబ్జాపైనే ధ్యాస చూపించారే తప్ప మున్సిపాలిటీని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం కాలువల్లో చెత్తను తీయడానికి రూ.42.94 లక్షల నిధులు విడుదల చేసిందని అన్నారు. మున్సిపాలిటీలో అధిక భాగం ప్రధాన కాలువలకు నిధులు కేటాయించాలని టిడిపి ఫ్లోర్‌డీలర్ వజ్జ బాబూరావు కోరారు. పురుషోత్తపురం నీలంబట్టి కాలువ, పురుషోత్తపురం, గాంధీనగర్, పెద్దఖానా కల్వర్టు, ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ప్రధాన కాలువ, కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి కాలువ, పాత జాతీయ రహదారి, శ్రీచైతన్య స్కూల్ నుంచి కాశీబుగ్గ ఎల్సి గేటు వరకూ ఉన్న కాలువ పూడికను తొలగించాలని కోరారు. దీనిపై ప్రతిపాదనలు చేసి పంపించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

వైస్ ఛైర్మన్ మీసాల సురేష్‌బాబు మాట్లాడుతూ మురుగువాడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కాలువలు బాగుచేయాలని కోరారు. టిడిపి కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ మాట్లాడుతూ సభకు డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అధికారులకు సమాచారం ఇచ్చి సభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌కు సూచించారు. దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల నియామకం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సిబ్బంది నియమకాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డొక్కరి తులసి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కరిం చాలని కోరారు. కార్యక్రమంలో ఎఇ అవినాష్, కౌన్సిలర్లు డిక్కల ఆనందరావు, సప్ప అమ్మోజమ్మ, జోగ త్రివేణి, దుర్గాశంకర్‌పండా, సవర సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీస్ పహారా మధ్య సామాజిక తనిఖీ

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలు పోలీస్ పహారా మధ్య నిర్వహిస్తున్నారు. 2023-24లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో క్షేత్ర సహాయకులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. గత నాలుగు రోజులుగా గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించి గ్రామ సర్పంచ్, ఎంపిటిసిల ఆధ్వర్యాన నిర్వహిస్తున్నారు. ఉపాధి పనులపై వచ్చిన ఆరోపణలు సామాజిక తనిఖీ బృందం చదివి వినిపిస్తున్న సమయంలో గ్రామాల్లోని ఇరు గ్రూపులు ఒకరిపై మరొకరు వాదోపవాదాలు చేసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్ఐ బి.నిహార్ గ్రామసభల సమయలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని సింధువాడ,

ఫీల్డ్ అసిస్టెంట్లపై ఫిర్యాదుల వెల్లువ

గోనెపాడు, యరగాం గ్రామాల్లో మంగళవారం పోలీస్ పహారా మధ్య సామాజిక తనిఖీ నిర్వహించారు. మూడు గ్రామాల్లోనూ జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐలు, సిబ్బంది పాల్గొంటున్నారు. గోనెపాడు గ్రామసభలో డిఆర్‌పి నరేష్ ఆ గ్రామంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రకటిస్తూ గ్రామంలోని గ్రామ వాలంటీర్లకు జాబుకార్డులు మంజూరు చేసి ఉపాధి మస్టర్లు వేసినట్లు గుర్తించారు. అలాగే ఇతర ప్రాంతాల్లో ఉంటున్న మరికొంత మంది పనులకు వెళ్లకుండా నిధులు చెల్లింపులు నిర్వహించినట్లు గుర్తించారు. అలాగే కూలీల వద్ద జాబు కార్డులు లేకుండా పనులు నిర్వహిస్తున్న సమయంలో అందుబాటులో ఉండాల్సిన రికార్డులు కూడా లేవని ప్రకటిస్తున్న సమయంలో ఇరు గ్రూపుల మధ్య

పహారా కాస్తున్న పోలీసులు

వాదోపవాదాలు చోటు చేసుకుంటూ కొంతమేర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో గార ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి ఘర్షణను అదుపు చేశారు. ఆగస్టు 3న సరుబుజ్జిలి మండల కేంద్రంలో నిర్వహించనున్న సామాజిక తనిఖీలో బృందం ప్రవేశపెట్టేటప్పుడు మరింత గందరగోళం ఏర్పడడం ఖాయమంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గోనెపాడు గ్రామసభలో ఎంపిటిసి మెట్ట రాము, సర్పంచ్ బిర్లంగి నాగేశ్వరరావు, తెలుగు యువత నాయకులు ఎస్.రామచంద్రమూర్తి, ఎస్ఆర్‌పిపి రామారావు, ఎపిఒ పార్వతి పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి- మందస

సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్ డిమాండ్ చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం పాత తేదీతో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ... మండలంలోని హరిపురం అంబేద్కర్ కూడలి వద్ద సంబంధిత ప్రతులను మంగళవారం దహనం చేశారు. అనంతరం తహశీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఎంపిడిఒ ఎ.రఘుపతిరావు, ఎంఇఒ-2 భాస్కరరావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది అక్టోబరు నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయడం మోసపుచ్చడమేనని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, పూర్వ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి కొండలరావు, కంసరాన మాధవరావు, జిల్లా కౌన్సిలర్లు తరిణి సోమేశ్వరరావు, గున్న చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన సాధు దేవి ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ద్వితీయస్థానం సాధించింది. ఈ మేరకు వల్లేవలసకు చెందిన మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆమెకు మంగళవారం దుశ్శాలువ కప్పి సన్మానించి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భం గా సంస్థ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ దేవి మాదిరిగానే ప్రతి ఒక్క విద్యార్థీ బాగా చదివి మంచి మార్కులు సాధించి, ఉన్నతవిద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు చిన్నవాడు, అర్జునుడులు ప్రధానో పాధ్యాయులు బరాటం కామరాజు, మనబడి ప్రతినిధులు గేదెల శివారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవిని సన్మానిస్తున్న సభ్యులు

సమీక్షిస్తున్న డిఎల్‌పిఒ రమణ

ఇంటిపన్ను వసూళ్లు వేగవంతం

కొత్తూరు : ఇంటిపన్ను వసూలు వేగవంతం చేయాలని టెక్కలి డిఎల్‌పిఒ రమణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. పిఎం విశ్వకర్మ, పంచాయితీ రికార్డులను ఆడిట్ చేయించారు. ఎంపిడిఒ త్రివిక్రమరావు, ఇఒపిఆర్‌డి బసవ రాంబాబు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి

ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

కోటబొమ్మాళి స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి కె.వి.మహేశ్వర్‌రెడ్డి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో శాంతిభద్రతలపై చర్చించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్‌పి కె.బాలచంద్రారెడ్డి, ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న పోలీసులు

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

రణస్థలం: స్థానిక జె.ఆర్.పురం పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎన్.సతీష్ తన స్వగ్రామమైన విజయనగరంలో అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతి చెందిన కానిస్టేబుల్ సతీష్ కుటుంబ సభ్యులకు ఎస్‌పి కె.వి.మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు సతీష్ భౌతిక కాయానికి విజయనగరంలో వారి ఇంటి వద్ద నివాళ్లర్పించారు. జిల్లా పోలీసు అసోసియేషన్ తరపున డెత్ రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.లక్ష చెక్కును మృతుడు సతీష్ భార్య చంద్రకళకు అందజేశారు. జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్ష, కోశాధికారులు రోణంకి కృష్ణంనాయుడు, కె.భుజంగరావు, కార్యవర్గ సభ్యులు నర్సింహులు, జగదాంబ, రాష్ట్ర అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె.రాధాకృష్ణ, జె.ఆర్.పురం ఎస్ఐ కె.గోవిందరావు, రైటర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఒ.వి పేట విఆర్‌ఒపై దాడి

బూర్జ : మండలంలోని ఒ.వి పేట విఆర్‌ఒ వాపారి లక్ష్మీనారాయణపై మంగళవారం దాడి చేశారు. విఆర్‌ఒ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బూర్జ ఉంటూ ఓ.వి పేట విఆర్‌ఒగా పనిచేస్తున్నారు. ఓ.వి పేటకు చెందిన పిల్లా మల్లేశ్వరరావుతో గతేడాది పొలం వద్ద నీటి విషయంలో ఘర్షణ జరిగింది. మల్లేశ్వరరావు కుమారుడు వెంకటరమణ నేవీలో పనిచేస్తున్నారు. ఇటీవల సెలవుపై స్వగ్రామానికి వచ్చాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విఆర్‌ఒ లక్ష్మీనారాయణ బైక్ వస్తుండగా... పాత కక్షలు మనసులో పెట్టుకున్న వెంకటరమణ ఆయనపై రక్తం వచ్చేలా దాడి చేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108లో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు.

గాయపడిన విఆర్‌ఒ లక్ష్మీనారాయణ

గస్తీ కాస్తున్న పోలీసులు

ఎంపిటిసిపై దాడికి యత్నం

టెక్కలి రూరల్ : మండలంలో చాకిపల్లిలో వైసిపి నాయకుడు, ఎంపిటిసి పొందర శ్రీనివాసరావుపై అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సోమవారం రాత్రి దాడి ప్రయత్నించారు. అప్రమత్తమైన శ్రీనివాసరావు 100కు ఫోన్ చేశారు. ఎస్‌పి స్పందించి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు గ్రామానికి పంపించి పోలీసు గస్తీ నిర్వహించారు. అయితే గతంలో శ్రీనివాసరావు పింఛను తొలగించారని నెపంతో ఈ దాడికి యత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంజిఆర్

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పాతపట్నం వెనుకబడిన నియోజకవర్గమని, వలసలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. వాటిని అరికట్టేందుకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే గిరిజన గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు.

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

వ్యవసాయాధికారులతో సమీక్ష

పోలాకి : మండలంలోని కత్తిరివానిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎరువులు కొరత లేకుండా సకాలంలో సరఫరా చేయాలని ఆదేశించారు. ఎరువులు నిల్వ చేయడానికి గోదాములు సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అన్నివేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.శ్రీధర్, నరసన్నపేట ఎడిఎ రవీంద్రభారతి, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట ఎఒలు సునీత, చిరంజీవి, సురేష్, వెంకటరావు పాల్గొన్నారు.

నేలబావిలో మందులు

నేలబావిలో పడేసిన మందులు

పొందూరు: ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతనిస్తూ రూ.వేల కోట్లు ఖర్చు చేసి సకాలంలో మందులను సరఫరా చేస్తుంటే ఆ మందులు చెత్త కుప్పల్లో, నేలబావుల్లో దర్శనమివ్వడంతో ఇది సమంజసమా అంటూ కనిమెట్ట గ్రామ వాసులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో రోగులకు అందించాల్సిన మందులు సచివాలయం సమీపంలోని నేలబావిలోను, చెత్త కుప్పల్లో పడేయడంతో సంబంధిత అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఒకవేళ మందులు కాలం చెల్లినవి అయినా వాటిని ఈ విధంగా బావుల్లోను, చెత్త కుప్పల్లో పడివేయడమేమిటని, గ్రామంలోని చిన్నారులు తెలియక వాటిని వినియోగిస్తే పరిస్థితి ఏంటంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇలా మందులను నేలబావిలో వేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమైయ్యే ప్రమాదం ఉందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సచివాలయం శుభ్రం చేసిన సందర్భంలో ఆక్కడ కాలం చెల్లిన మందులు ఉండడంతో వాటిని దూరంగా పారివేయాల్సి ఉంది. కానీ, సమీపంలో వినియోగం లేని నేలబావిలో పడేసినట్లుగా సంబంధిత సిబ్బంది పేర్కొన్నట్లు సమాచారం.

వేధింపులకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పని చేసేచోట మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించే కమిటీలు ఉండాలని సిఐ టి.ఇమ్మాన్యుల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన పోష చట్టంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2013లో మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పని చేసేచోట మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోంలు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు, ఆస్పత్రుల, సహకార సంస్థలు, సేవా సంస్థలు, విద్యా సంస్థలు, కార్పొరేషన్లు, గృహ నిర్మాణాలు, స్వయం ఉపాధులు వద్ద మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. భౌతికంగా శరీరాన్ని తాకటం, శారీరకంగా కలవాలని అభ్యర్థించడం, బలవంత పెట్టడం, శృంగాపరమైన చేష్టలు, సంభాషణలు, కామెంట్స్, అసభ్యకర సైగలు, వర్ణనలు, మానసికంగా బాధ కలిగించేలా మాట్లాడడం, నిస్సహాయురాలను చేసి ప్రవర్తించడం, అవాంఛనీయంగా, అనైతికంగా బలవంతం చేయడం, ద్వంద్వార్థాలుగా మాట్లాడడం, దుఃఖం, కోపం తెప్పించేలా, ఆత్మగౌరవం దెబ్బ తీసేలా ప్రవర్తించడం తదితర అంశాలన్నీ లైంగిక వేధింపులలోనికి వస్తాయని అన్నారు. సెల్‌లో ఎస్ఎంఎస్‌లు, వాట్సప్, ఈమెయిల్స్, భయపెట్టేలా బ్లాక్ మెయిల్ చేయడం వంటివి చేయరాదన్నారు. సదస్సులో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగారాణి, న్యాయవాది నాగరాజుపాత్రో, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ ఇమ్మాన్యుల్‌రాజు

చలనచిత్ర అభివృద్ధికి సహకారం

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యాన తన వంతు సహకారాన్ని అందిస్తానని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని పాలపోలమ్మ ఆలయం ఆవరణంలో మంగళవారం షూటింగ్ జరుపుకోనున్న 'ఆకలి' అనే చలన చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చిన ఎందరో మహానుభావులు ఉన్నారని అన్నారు. వారందరూ ప్రజలకు వినోదాన్ని పంచిపెట్టడానికి నిరంతరం శ్రమించడం అభినందనీయమన్నారు. కళింగ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుగుతున్న ఈ చిత్ర దర్శకుడు జి.అప్పారావు, నటీనటులు ప్రకాష్, విక్రమ్ ప్రసన్న, స్రవంతి, నటులు సనపల అన్నాజీరావు, బి.కృష్ణారావు, కుమార్‌నాయక్, దుర్గా, టిడిపి పట్టణ నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, తమినేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్లాప్ కొడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ పరిధిలో పైడిభీమవరం ఫ్లైఓవర్‌పై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై తణుకు నుంచి మందస మండలానికి బైక్‌పై సవర జీవన్ (21), సవర హర్యాని (25)లు వెళు తున్నారు. ఫైఓవర్‌పై ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా... బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి ప్రమాదస్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. ఎస్ఐ గోవిందరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

సకాలంలో ఎరువుల పంపిణీ

కవిటి : ఎరువులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- కవిటి

రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేసిన ఘనత టిడిపిదేనని నాయకులు పొందల కృష్ణారావు, బెందాళం విజయకృష్ణ అన్నారు. మండలంలోని బెజ్జిపుట్టుగ, బొరివంక గ్రామాల్లో రైతులకు మంగళవారం రాయితీపై ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అమూల్య, దూగాన దివాకర్, కర్రి ఢిల్లేసు, బార్ల జగన్నాథం, రెయ్యి సోమేష్, శ్రీకాంత్, ఎన్ని వేణుగోపాల్, పిరియా మనోజ్, బెందాళం పద్మనాభం, బల్లెడ శ్రీనివాస్, లండ రాజు పాల్గొన్నారు.

కంచిలి : మండలంలోని మండపల్లి పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద పెద్దశ్రీరాంపురం ఎంపిటిసి ప్రతినిధి మాదిన రామారావు రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు వెంకట్రావు, దామోదరరావు, గోపి, ఉద్యానవన శాఖ సిబ్బంది గంగరాజు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనులు వేగవంతం

పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

పొందూరు: ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొందూరు-వాంద్రంగి సరిహద్దులో ఉన్న కాలువ నిర్మాణం పనులు శరవేగంగా చేపడుతున్నారు. పాతబస్టాండ్ కూడలిలో సుమారు ఏడేళ్లగా కాలువ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో గుంతలు ఏర్పడి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోతుంది. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఈ సమస్యను పొందూరు టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు కూన రవికుమార్, నడుకూరి ఈశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో త్వరితగతిని కాలువ నిర్మాణపనులు పూర్తిచేయాలని ఆర్‌ఎండ్‌బి అధికారులను ఆదేశించడంతో నిర్మాణ పనులను వేగవంతం చేశారు. ఈ పనులను టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, సర్పంచ్ గాడు నాగరాజు, మాజీ సర్పంచ్ బూరాడ వెంకటరమణ, ఎఇ ఆంజనేయనాయక్‌లు పరిశీలించారు.

సుదీర్ఘ కాలం విద్యాశాఖలో సేవలు

డిఇఒ వెంకటేశ్వరరావు ప్రస్థానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పుట్టి పెరిగిన ప్రాంతంలోనే చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి జిల్లా విద్యాశాఖకే వన్నెతెచ్చి అందరి మన్ననలను ప్రస్తుత జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు అందుకున్నారు. ప్రస్తుతం మన్యం జిల్లా పాలకొండ డివిజన్ కేంద్రం ఆయన స్వస్థలం. తండ్రి పోలీసు శాఖలో పనిచేయడంతో ఉద్యోగ రీత్యా శ్రీకాకుళంలో స్థిరపడ్డ ఆయన నగరంలోని పిఎస్ఎన్ఎం స్కూల్‌లో ప్రాథమిక విద్య నభ్యసించారు. ఉన్నత విద్య వరం స్కూల్లో పూర్తి చేసి ఆర్ట్స్ కళాశాలలో ఉన్నత విద్య చదివారు. డిగ్రీ చదువుతున్న సమయంలోనే ఎపిపిఎస్‌సి ద్వారా 1983లో పరీక్షకు హాజరైన ఆయనకు 1985లో విద్యాశాఖలో జూనియర్ సహాయకునిగా ఉద్యోగం వచ్చింది.

అక్కడి నుంచి సీనియర్ సహాయకునిగా, సూపరింటెండెంట్‌గా ఇక్కడే పనిచేశారు. అనంతరం డిప్యూటీ డిఇఒగా ఉద్యోగోన్నతి లభించడంతో చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. అక్కడి నుంచి విజయనగరం జిల్లాకు వచ్చిన ఆయనను ఎడిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. తదనంతరం ఎడిగా ఉద్యోగోన్నతి లభించడంతో జిల్లాకు తిరిగి నియమితులయ్యారు. ఈ ఏడాది ఉద్యోగోన్నతి లభించడంతో ఆయనను జిల్లా విద్యాశాఖాధికారిగా గత ప్రభుత్వం నియమించింది. డిఇఒగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతో సమర్థతతో పనిచేసిన ఆయనును ఉన్నతాధికారుల మెప్పుపొందారు. 39 ఏళ్ల పాటు సేవలందించిన ఆయన ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన సతీమణి శేషుకుమారి గృహిణి కాగా, పెద్దకుమారుడు సురేష్ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. చిన్నకుమారుడు ప్రదీప్ స్థానికంగా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు.

వెంకటేశ్వరరావు, శేషుకుమారి దంపతులు

గొర్రెల పెంపకంతో ఆర్థిక ప్రయోజనం

పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జయరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో పంటల సాగుతో పాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను రైతులు ఎంచుకుని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.జయరాజు సూచించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం అమల్లో భాగంగా నగరంలోని జిల్లా పశుసంవర్థక శాఖ కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందారులకు శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర గొర్రెల, మేకల అభివృద్ధి పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించుకునేందుకు గొర్రెలు, మేకల పెంపకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమగ్ర గొర్రెల అభివృద్ధి పథకం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బమ్మిడి ఓగేశ్వరరావు మాట్లాడుతూ ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు మెరుగైన పద్ధతులు అవలంభించాలన్నారు. పాలకొండ, కొత్తూరు సహాయ సంచాలకులు పి.మాణిక్యరావు, జి.నారాయణరావు గొర్రెల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్సన్ ఇన్‌ఛార్జి టి.పి మనోజ్ కుమార్, డీడీ కంచరాన రాజగోపాల్, పశువైద్యులు స్వాతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయరాజు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

నష్టపరిహారం చెల్లించలేదు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

అణువిద్యుత్కేంద్ర ఏర్పాటు సందర్భంగా 2017లో ఆర్అర్ ప్యాకేజీ ఇస్తామని అన్నారని, ఇప్పటికీ ఇవ్వలేదని మండలంలోని కొవ్వాడ గ్రామస్తులు వాపోయారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కొవ్వాడ అణువిద్యుత్కేంద్రం అధికారులతో, గ్రామస్తులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు పిడిఎఫ్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. మినీ జట్టి కోసం రూ.ఆరు కోట్లు, గ్రామ కంఠం, చెట్లు, వ్యవసాయం బోర్లకు పరిహారం చెల్లించాలని కోరారు. ఒక్కో కుటుంబానికి 5 సెంట్లు భూమిలో రెండు సెంట్లలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అణువిద్యుత్ చీఫ్ ఇంజినీర్ ప్రసాద్, కొవ్వాడ మాజీ సర్పంచ్ మైలపల్లి పోలీసు, కె.లక్ష్మణ్, టిడిపి నాయకుడు లెంక ప్రభ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి- పలాస

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి తమకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 2003 డిఎస్‌సి బ్యాచ్ ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ అమలు చేసిన తేదీ కంటే ముందే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై పలు కారణాలతో ఆలస్యంగా విధుల్లో చేరమని అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2004లో టిడిపి ప్రభుత్వ కాలపరిమితి ముగియడంతో అనంతరం వచ్చిన ప్రభుత్వంలో జరిగిన జాప్యం కారణంగా రాష్ట్రంలో 9 వేల పైచిలుకు ఉద్యోగులు సిపిఎస్‌లోకి నెట్టివేయబడ్డారని వివరించారు. ఈ తరహాలో గోవా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో సమస్య వచ్చిందని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ... సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఒడియా పాఠ్య పుస్తకాలతో అపోటా సభ్యులు

చేరుకున్న ఒడియా పాఠ్య పుస్తకాలు

ప్రజాశక్తి- కవిటి

ఏపిలో ఒడియా మాధ్యమం చదువుతున్న 9,10 తరగతుల విద్యార్థులకు రూ.2 లక్షల విలువ చేసే ఒడియా సాహిత్య పుస్తకాలు ఒడిశా ప్రాంతీయ మాధ్యమిక బోర్డు మంగళవారం అందజేసింది. ఈ సందర్భంగా ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాడి మాట్లాడుతూ ఒడియా లాంగ్వేజ్ పుస్తకాలు అందించుటకు కృషి చేసిన డిప్యూటీ సెక్రటరీ సుభాష్ చంద్ర బెహెరా, ఉత్కళ సమ్మిళని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లడా అద్వైత కుమార్ పాత్రో, రవీంద్ర కుమార్ మిశ్రో, ఉత్కళ సమ్మిలిని, గంజాం శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రత కుమార్ సాహు, దీనబంధు శ్రీపల్లవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ భాష పాఠ్య పుస్తకాలు ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, మందస, మెళియాపుట్టి మండల కేంద్రాల్లో బుధవారం నుంచి పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిప్యూటీ సెక్రటరీ సనాతన బిసోయి, ఒడియా డిఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఇచ్ఛాపురం బాపుజీ పాఠాగార్ అధ్యక్షుడు రఘునాథ గౌడ, ఉత్కళ సమ్మిళని గంజాం శాఖ అధ్యక్షుడు సుబ్రత కుమార్ సాహు, గోపినాథ బెహెరా పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎపిఎం కూర్మారావు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

పరిసరాల పరిశుభ్రతపై మహిళలు ముందుండాలని, దోమలు చిన్నవే కానీ, అవి కుడితే చాలా పెద్ద ప్రమాదమని వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండలంలోని దూసి పంచాయతీలో మహిళా సంఘాలకు పరిసరాల పరిశుభ్రత మరియు శానిటేషన్ కార్యక్రమాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు కేవలం ఆర్థిక అంశాలకే పరిమితం కాకుండా మీ జీవనోపాధులను మెరుగు పరుచుకోవాలన్నారు. సామాజిక అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మనం ఉండే ప్రదేశాల్లో మన ఇంటి పరిసరాలతో పాటు మన వీధులను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్ మామిడి చంద్రరావు, విఒఎలు సువర్ణ, సునీత పాల్గొన్నారు.

18మంది రక్తదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా జరుపుకోవడం కంటే ఆ రోజున తోటి వారిని బతికించుకోవాలన్న ఆలోచనెంతో గొప్పదని తెలుగు యువత రాష్ట్ర నాయకులు మెండ దాసునాయుడు అన్నారు. నగరంలోని అరసవల్లి కూడలి వద్ద ఉన్న హాయ్ బేకరీ అధినేత కనుగుల రాము, లక్ష్మిల కుమార్తె చర్విత జన్మదినం సందర్భంగా బేకరీ సిబ్బంది, కుటుంబ సభ్యులు 18 యూనిట్ల రక్తదానం చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డాక్టర్ టి.మణికంఠం, అప్పన్న, చిన్నారావు, కె.వెంకటరమణ, మెట్ట స్వర్ణలత, సతీష్, కె.శివ, రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిడి లోకేష్

వ్యవసాయ పనులకు ప్రాధాన్యం

పొందూరు: ఉపాధి హామీ నిధులతో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎచ్చెర్ల క్లస్టర్ ఎపిడి కె.లోకేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో క్లస్టర్ పరిధిలోని పొందూరు, ఆమదాలవలస, ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల ఉపాధి హామీ అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన పనుల్లో ప్రగతిని సాధించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత గల చెరువులకు, పంట కాలువలతో పాటు చిన్న, సన్నకారు రైతులకు సుస్థిర ఆదాయాన్నిచ్చే పళ్ల తోటల పెంపకం పనులు చేపట్టారు. భూగర్భ జలాలను పెంచుతూ భూములకు తేమ శాతం పెంచే కందకాలు, ఫారం పాండు త్రవ్వకం పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎపిఒలు శ్రీనివాసరావు, లక్ష్మీనర్సింహం, సత్యనారాయణ, శ్రీనివాసులనాయుడు, సత్యవతి, ఇసిలు, టిఎలు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న రాజారావు

కెజిబివి తనిఖీ

పొందూరు : పాఠశాలల్లో యూడైస్ కార్యక్రమం వేగవంతంగా పూర్తిచేయాలని ఎంఇఒ-2 పట్నాన రాజారావు అన్నారు. మండలంలోని లోలుగు కెజిబివి పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యూడైస్ నమోదు కావాలని ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్యకు సూచించారు. రాష్ట్ర ఐటి సెల్ ఆదేశాలు మేరకు ప్రభుత్వం ఇచ్చిన సిమ్‌ను రూటర్‌కు అమర్చి యాక్టివేట్ చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

ఆశయాలను కొనసాగిద్దాం

పలాస : భూమి భుక్తి విముక్తి కొరకు ఒక నూతన సమాజాన్ని కాంక్షించి ఎంతో మంది అమరులు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని, వారి ఆశయాలను కొనసాగించినప్పుడే వారికి ఇచ్చిన నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. కాశీబుగ్గ సూదికొండ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో డాక్టర్ మల్లికార్జున్, దుమ్ము అప్పలస్వామి, ఉర్లామ్ మల్లేశ్వరరావుల 52వ వర్థంతి మంగళవారం నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు విషయంలో మోడీతో చంద్రబాబు నాయుడు రాజీ పడడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు వంకల పాపయ్య, మురిపింటి తాతారావు, జుత్తు కృష్ణారావు, పిఒడబ్ల్యు నాయకులు సరస్వతి పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ

పొందూరు: పాఠశాలకు వచ్చే చిన్నారులకు విద్యతో పాటు వారి ఆరోగ్యంపైనా దృష్టిని సారించాలని పాఠశాల, ఆరోగ్య సిబ్బందికి ఎంపిడిఒ సిహెచ్. సూర్యనారాయణ సూచించారు. మండలంలోని దల్లిపేట ఎంపియుపి పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈయనతో పాటు పాటు సచివాలయం, వైద్య సిబ్బంది ఉన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ సూర్యనారాయణ

పన్నుల చెల్లింపుతో ఆర్థికాభివృద్ధి

మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశ ఆర్థికాభివృద్ధి ప్రజలు చెల్లించే పన్నులపైనే ఆధారపడి ఉంటుందని, అందువల్ల విద్యార్థులు ఆదాయపు పన్నుల చెల్లింపుపై పూర్తి అవగాహన కల్పించాలని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు సూచించారు. నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో వాణిజ్యశాఖ ఆధ్వర్యాన ఇన్కమ్ టాక్స్ ఔట్రీచ్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆర్థిక వనరులు అవసరమని అన్నారు. వాటి కోసం వనరులు సేకరించే ప్రాథమిక మార్గాల్లో ఆదాయ పన్ను ఒకటన్నారు. జిల్లా ఆదాయ పన్ను అధికారి కె.రవికుమార్ ఆదాయపు పన్ను చెల్లింపు అవసరాన్ని వివరించారు.

కళాశాల కామర్స్ హెచ్ఒడి ఎల్.కృష్ణారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తన సంపాదనలో నుంచి పరిమితిని దాటి ఉన్నట్టయితే తప్పక పన్ను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, ఐక్యు ఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అధ్యాపకులు కె.లలితాబాయ్, బి.సంతోషిపట్నాయక్ పాల్గొన్నారు.

వ్యాధి నియంత్రణకు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

వర్షాకాలంలో పశువులకు సోకే ముద్దశర్మ, లంపి వ్యాధి పశువులకు సోకకుండా వ్యాధి నియంత్రణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని విశ్వనాథపురం, బలరాంపురం, పొడుగుపాడు, రామచంద్రాపురం, పులిబంద, రామేశ్వరం, చిన్నసాన గ్రామాల్లో 648 పశువులకు మంగళవారం ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టీకాలు నాలుగు మసాలు వయసు పైబడిన దూడలు నుంచి అన్ని వయసుల వాటికి వేసుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో తిలారు పశు వైద్యాధికారి ప్రజ్ఞచైతన్య, పశుసహాయక సిబ్బంది సిహెచ్.బాలమ్మ, కె.మహేష్, కె.ధర్మారావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

సంతబొమ్మాళి : తోటాడ పంచాయతీ తోటాడ, బలరాంపురంలో సర్పంచ్ యర్ల నాగుల సునీత ఆధ్వర్యాన 185 పశువులకు లంపి స్కిన్ వ్యాధి టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. కార్యక్రమంలో ఎహెచ్ఎ వెంకటరమణ, రామరాజు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి

కవిటి: కవిటి నుంచి బట్టివానిపాలెం, చిన్నకర్రివానిపాలెం, కొత్తపాలెం, పెద్దకర్రివానిపాలెం, ఇద్దివానిపాలెం గ్రామాలకు వెళ్లే రహదారికి ఇరువైపులా తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆయా గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ గ్రామానికి వచ్చే రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున పిచ్చిమొక్కలు పెరిగి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం గమనించడానికి వీలు లేకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా తమవి సముద్ర తీర ప్రాంతాలు కావడంతో వ్యాపారం నిమిత్తం రోజూ పెద్దపెద్ద వాహనాలు తిరుగుతున్నాయని, ఆయా సమయంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాగుపిల్లి పురుషోత్తం, సిహెచ్.విజయ్, లక్ష్మీనారాయణ, కర్రి జయరాం పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని పి.ఎన్.కాలనీలో లివర్ కేనర్‌తో బాధపడుతున్న లక్ష్మణరావుకు నానాజీ సిల్క్స్ రాజా-వెంకీల మిత్ర బృందం రూ.83వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. నగదు తోపాటు ఆ కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితుడు లక్ష్మణరావు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ అనిల్ నరేష్, సాయి, వెంకటేష్, వాసు, పవన్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న బయ్యి సోమేశ్వరరావు కుటుంబానికి యువతరం సేవా సమితి ఆర్థిక సాయం అందించింది. మండలంలోని భావనపాడులోని అతని స్వగృహంలో భార్య నీలవేణికి మంగళవారం రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. సోమేశ్వరరావు 20 రోజుల క్రితం ఇంట్లో అకస్మాత్తుగా కళ్లు తిరిగి కుప్పకూలి కోమాలోకి వెళ్లిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా... మెదడు లో రక్తం గడ్డకట్టిందని నిర్ధారించారు. ప్రస్తుతం అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి అధ్యక్షులు చింత మురళి, ఇన్‌ఛార్జిలు గోరకల సునీల్, విగ్నేష్, అన్నెపు లక్ష్మణరావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

జి.సిగడాం : మండలంలోని నిద్దాంలో రచ్చబండ నిర్మాణానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ విశ్వక్సేన్ రూ.30 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రవికుమార్, కాకర్ల బాబాజీ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి- పర్లాకిమిడి

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని గజపతి జిల్లా సిపిఎం కార్యదర్శి దొండపాణి రైతో పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుదారులకు పది కేజీల బియ్యం, గోధుములు, కంది పప్పు, పంచదార సరఫరా చేయాలన్నారు.

పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారిక మందులు సబ్సిడీపై సరఫరా చేయాలన్నారు. దళిత, ఆదివాసీ విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఆహార పదార్థాలపై ఉనన జిఎస్‌టిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐకెఎస్ నాయకులు ముచ్చి బంగారు, శ్రీ బెహరా, మానస జెనా, మొహితో మిషాల్ పాల్గొన్నారు.

కర్తలిపాలెంలో 'పొలంబడి'

సోంపేట: పంట సాగులో సాగుఖర్చు తగ్గించడానికి పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ఎఒ బి.నరసింహమూర్తి తెలిపారు. ఈ ఖరీఫ్ కాలంలో ఇండియా పొలంబడి పేరుతో మంగళవారం 25 ఎకరాల్లో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విత్తన గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం కింద సాగు చేస్తున్న నారు మడులను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కుమారి, ఉష, ఎపి ప్రకృతి వ్యవసాయ మండల సమన్వయకర్త కుమారి పాల్గొన్నారు.

అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

కోటబొమ్మాళి: ఎన్ని చట్టాలున్నా మానవ అక్రమ రవాణా జరుగుతునే ఉన్నాయని, దీనిని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని న్యాయవాదుల మండల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం న్యాయ విజ్ఞానం సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.సంతోషి, కానిస్టేబుళ్లు ఎస్.వెంకటరావు, ఎర్రన్న, సివిక్స్ లెక్చరర్ ఎం.గోవిందరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

బకాయి జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- పొందూరు

పాఠశాల పరిశుభ్రత చేపట్టే స్కూల్ శానిటరీ వర్కర్లకు మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రాంబిల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల-2 ఆవరణలో మండల స్థాయి స్కూల్ శానిటరీ వర్కర్స్ యూనియన్ మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల ప్రాంగణంలో మరుగుదొడ్లు శుభ్రం చేయడం, తరగతి గదుల్లో బెంచీలను సర్దడం నుంచి తుడుపుల వేచే వరకు వరకు పనులు చేస్తున్నామని అన్నారు. తక్కువ వేతనంతో ఎక్కువ పని కాలంలో పని చేయించుకుంటున్నారని అన్నారు. పనికితగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్.పద్మ, పి.పార్వతి, హెచ్.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రేపు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఆగస్టు 1న నిర్వహిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ బి.సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొంటారని అన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల వైద్యులు, సిబ్బంది పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలన్నారు.

ధ్రువపత్రాలను అందజేస్తున్న హెచ్ఎం విశ్వనాథం

పోగొట్టుకున్న ధ్రువపత్రాలు అందజేత

పాతపట్నం: కొత్తూరు మండలం మెట్టూరుకు చెందిన పెద్దకోట నందిని ఆదివారం ఉదయం మెట్టూరు నుంచి టెక్కలి వెళ్తుండగా... మార్గంమధ్యలో పదో తరగతి ధ్రువపత్రం, టిసి పోగొట్టుకుంది. ఈ ధ్రువపత్రాలు మండలంలోని తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం దొరికింది. వాటిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఇంగ్లీష్ టీచర్ మాధవరావుకు అప్పగించారు. వాటిపై ఉండే ఫోన్ నంబరు ఆధారంగా విద్యార్థి నందినికి సమాచారం అందజేశారు. విద్యార్థి సంతోషంతో తల్లిదండ్రులు హేమసుందరరావు, ధనలక్ష్మిలతో కలిసి పాఠశాలకు చేరుకున్నారు. అందరి సమక్షంలో వాటిని అందజేశారు. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి నందిని కృతజ్ఞతలు తెలిపారు.

పరిశీలిస్తున్న ఎంఇఒ గోవిందరావు

ప్రయివేటు పాఠశాలల తనిఖీ

కొత్తూరు: మండలంలోని విజ్ఞానభారతి, హోలీక్రాస్, బ్రిలియంట్ పాఠశాలలను ఎంఇఒ చందక గోవిందరావు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టీలు, రికార్డులు, అనుమతిపత్రాలను పరిశీలించారు. విద్యార్థులకు ఒత్తిడి లేని బోధన ఉండాలని యాజమాన్యాలకు ఆదేశించారు. వీరితో పాలు డేటా ఆపరేటర్ రాజేష్ ఉన్నారు.

ప్రహరీ నిర్మించాలని వినతి

కవిటి: మండలంలోని బెలగాం అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని టిడిపి నాయకులు మణిచంద్రప్రకాష్ కోరారు. ఈ మేరకు ఐసిడిఎస్ సిడిపిఒ నాగరాణిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బాసుదేవ్ రౌలో, సంతోష్‌పట్నాయక్, రంగారౌలో, అంగన్వాడీ సూపర్‌వైజర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు